# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 208 మంగళవారం 7 - 04 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# అందుకే యాక్షన్ ప్లాన్

**అనంతపురం, ఏప్రిల్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో సీఎం పర్యటించారు. నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మ సేద్యం వంటివి గతంలో చేపట్టామని వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిందన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ. 1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు.

డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారిందని సీఎం చంద్రబాబు చెప్పారు. హార్టికల్చర్‌లో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు.

వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు.

వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం..గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.పార్లమెంటులో

2లో



## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా, 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు: రాహుల్

**లాస్‌పేట్, ఏప్రిల్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు.

అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవహారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహుల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.




## కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్‌ఏ

**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ (ూఞఇఅశీం) ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది.ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు

2లో

## విజయవాడలో అగ్ని ప్రమాదం.. కారు దగ్ధం

**విజయవాడ, ఏప్రిల్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నగరంలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై..కారులో ప్రయాణిస్తున్న వారికి తెలిపారు. వారు వెంటనే కారు ఆపి అందులో నుంచి దిగిపోయారు. ఆ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో కారు దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తు న్నారు. రద్దీ ప్రాంతమైన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్

2లో





2లో

## మూలపేట పోర్టుపై విష ప్రచారం.. వైసీపీపై మంత్రుల ఫైర్

## గత పాలకుల వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి: మంత్రి గొట్టిపాటి రవికుమార్



**పిడుగురాళ్ల, ఏప్రిల్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పిడుగురాళ్ల మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి సేవలు ఈ ఏడాది ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఈ మెడికల్ కాలేజీ, బోధన ఆసుపత్రి నిర్మాణం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో

2లో



## ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ హతం

**టెహ్రాన్:** ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని

2లో



2లో

## కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు: వాతావరణ శాఖ

## బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు నీటిని భూమిలో దాచుకోవాలి: సీఎం చంద్రబాబు

50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్‌ఏ

తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది.

## గత పాలకుల వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి: మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయి పదమూడేళ్లు అయినా.. రాజధాని లేదని దేశమంతా నవ్వుతున్నారని అన్నారు. గత పాలకుల వల్లే మన రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గత ఐదేళ్ల కాలంలో మూడు ప్రాంతాల పేర్లు చెప్పారని.. ప్రస్తుతం మూడు ఊర్ల పేర్లు చెబుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఇప్పటికి కూడా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఈ సందర్భంగా ఎండగట్టారు. మార్కాపురం మెడికల్ కాలేజీ కోల్డ్ స్టోరేజ్‌లా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## విజయవాడలో అగ్ని ప్రమాదం.. కారు దగ్ధం

వద్ద ఈ ఘటన చోటు చేసుకోవడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రహదారిపై నుంచి కారును పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## మహిళపై దురుసుగా ప్రవర్తించిన వేటపాలెం ఎస్ బి ఐ మేనేజర్‌పై చర్యలు కోరుతూ ఫిర్యాదు




**వేటపాలెం, ఏప్రిల్ 6 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలంలోని ఎస్బీఐ ప్రధాన శాఖలో మహిళపై బ్యాంక్ మేనేజర్ దురుసుగా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధిత మహిళ రెహానా మహమ్మద్ తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 20న కొత్త అకౌంట్ ఓపెన్ చేయగా ఇప్పటివరకు పాస్‌బుక్ ఇవ్వలేదని ఆరోపించారు.

పాస్‌బుక్ కోసం పలుమార్లు బ్యాంకుకు వెళ్లినప్పటికీ "ప్రింటర్ పనిచేయడం లేదు, రేపు రండి, వారం తర్వాత రండి" అంటూ సిబ్బంది కాలయాపన చేసినట్లు ఆమె తెలిపారు. ఈ క్రమంలో సోమవారం (ఏప్రిల్ 6) మళ్లీ బ్యాంకుకు వెళ్లి పాస్‌బుక్ కోరగా, మేనేజర్ నాగేశ్వరావు తనపై దురుసుగా ప్రవర్తించి, "విలేకరులకు చెబుతావా... పోలీస్ కేసు పెడతా" అంటూ బెదిరింపులకు దిగారని ఆరోపించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తన సమస్యను మాత్రమే చెప్పినందుకు ఇలాంటి వ్యవహారం అన్యాయమని రెహానా మహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. మేనేజర్ నాగేశ్వరావుపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఖాతాదారులతో మర్యాదగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఖాతాదారులు కూడా కోరుతున్నారు. చర్యలు తీసుకోకపోతే బ్యాంకు ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని బాధితురాలు హెచ్చరించారు

## మూలపేట పోర్టుపై విష ప్రచారం.. వైసీపీపై మంత్రుల ఫైర్

శ్రీకాకుళం, ఏప్రిల్ 6: మూలపేట పోర్టును మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు ఈరోజు(సోమవారం) పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ మాట్లాడుతూ..మూలపేట పోర్టును పరిశీలించామని.. ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష మూలపేట పోర్టు అని అన్నారు. రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టామని.. 1,524 ఎకరాల్లో 4 బెర్త్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టును 2026 నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తైనట్లు మంత్రి తెలిపారు. 20 నెలల్లోనే 49.63 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. కర పత్రిక అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. పోర్టు కోసం కావల్సిన ఉప్పు భూముల విషయంలో వైసీపీ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉప్పు భూముల కోసం కేంద్రంతో సంప్రదింపులు చేశామని.. 385 ఎకరాల ఉప్పు భూములను లీజ్‌పై కేంద్ర కేటాయించిందని వివరించారు.

వైసీపీ నేతలు 20 నెలల తరువాత రాజకీయం చేస్తున్నారని.. ఈ 20 నెలలు నిద్ర పోయారా అంటూ మంత్రి ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజలు అందుకే బుద్ధి చెప్పారన్నారు. రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడుదాం రండి అంటూ జగన్, వైసీపీ నేతలకు మంత్రి ఛాలెంజ్ విసిరారు. గతంలో అమరావతికి ఓకే అన్న జగన్.. మోసం చేసి తరువాత మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధి చేసే నాయకుడు కాదని.. విధ్వంసం సృష్టించే నాయకుడంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే 11సీట్లకి పరిమిత మయ్యారన్నారు. దేశంలో ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్‌లలో బోగాపురం నంబర్ 2గా నిలవనుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

మూలపేట వాసులు త్యాగధనులు: మంత్రి అచ్చెన్నాయుడు

మూలపేట పోర్టు పనులు 20 శాతం నుంచి 76 శాతం పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పోర్టులో షిప్ వచ్చి ల్యాండ్ అయ్యిందని.. బెర్త్‌లు లేకుండా షిప్ రాదు కదా అని అన్నారు. పోర్టు కట్టిన తరువాత రోడ్డు, రైల్ రవాణా అవసరం ఉంటుందన్నారు. పోర్టు కోసం సాల్ట్ ల్యాండ్‌లు అవసరమని చెప్పుకొచ్చారు. 385 ఎకరాల సాల్ట్ భూములను కేంద్రం లీజ్‌కు ఇచ్చిందని.. దానిపై కూడా ఒకరు కోర్టుకు వెళ్లారన్నారు. పోర్టును నవంబర్ నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫారెస్ట్ ల్యాండ్, జెన్ కో పవర్ సమస్యలను వీలైనంత త్వరగా అధిగమిస్తామని చెప్పారు. అడ్డగోలుగా పూర్తి చేసినట్లు వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూలపేట వాసులు త్యాగధనులని కొనియాడారు. పోర్టు వల్ల ఎంప్లాయిమెంట్ రాదని.. పోర్టు పరిసరాల్లో పరిశ్రమలు రావాల్సి ఉందని చెప్పారు. 17 కంపెనీలు ల్యాండ్ కోసం దరఖాస్తు చేశాయని తెలిపారు. మూలపేట పోర్టును సందర్శించడానికి వైసీపీని ఆహ్వానిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు: వాతావరణ శాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 06: కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సోమవారం వెల్లడించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. ఒడిశా, దక్షిణ కోస్తా ప్రాంతాల్లోని ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని విశాఖపట్నంలోని వాతావరణ శాఖ వివరించింది. ఈ నేపథ్యంలో రాగల 24 గంటల్లో శ్రీకాకుళం, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, అల్లూరి సీతారామరాజు మన్యం, తూర్పు గోదావరితోపాటు ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగిలిన జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. దీంతో కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాలో సోమవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు స్పష్టం చేశారు. అలాగే గాలుల తీవ్రత దృష్ట్యా పాత భవనాలు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడ వద్దని హెచ్చరించారు. ఆదివారం శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడి ముగ్గురు మరణించగా.. ఈ రోజు (సోమవారం) మార్కాపురంలో ఒకరు మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. చికిత్స కోసం వీరిని యర్రగొండపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి రూరల్ మండలం దూళిపాళ్ళ గ్రామం నందు లింగిశెట్టి వారి రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తప్పుడు కేసులకు భయపడం..

రాజ్యాంగ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపాల్సిందే!- ఎమ్మార్పీఎస్.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె.)–** రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సామాజిక విద్వేషాలు రెచ్చగొడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గళమెత్తింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ నేతృత్వంలో సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ బి.కృష్ణారావుకు సుబ్రహ్మణ్యం పై ఫిర్యాదు చేశారు.

గతంలో చిలకలూరిపేట పట్టణానికి చెందిన నవతరం పార్టీ అధ్యక్షుడిగా చెప్పుకునే సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తన కార్యాలయంలో బహిరంగంగా ఎస్సీ రిజర్వేషన్లను మరియు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని రద్దు చేయాలని కరపత్రాలు విడుదల చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఎమ్మార్పీఎస్ నేతలు మండిపడ్డారు. దీనిపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు మాదిగ సదరు వ్యక్తిని మర్యాదపూర్వకంగా కలిసి వివరణ కోరగా సరైన సమాధానం చెప్పకపోగా ఇప్పుడు రివర్స్ కేసులకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా తప్పుడు కేసులతో లతో భయపెట్టలేరని ఆగ్రహం వ్యక్తం చేసారు.

కోటా సుబ్బు తన అనుచరులతో వచ్చి దాడి చేశారంటూ సుబ్రహ్మణ్యం పోలీసులకు అబద్ధపు ఫిర్యాదు చేయడాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండించింది. బాధితుడినే నిందితుడిగా చిత్రీకరిస్తూ కోర్టు కానిస్టేబుల్ ద్వారా ఫోన్ చేయించి బెదిరింపులకు దిగడం హేయమని నేతలు పేర్కొన్నారు. చట్టాన్ని రద్దు చేయమన్న వాడే చట్టం ముసుగులో తప్పుడు కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్పీని కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అలాగే ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జమ్మలమూడి విజయ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ హతం

సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్–జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు. 25 మంది మృతి ఇజ్రాయెల్–అమెరికా సోమవారంనాడు జరిపిన భారీ దాడుల్లో 25 మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యులను అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి. అమెరికా–ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు.

## నూతన వధూవరుల కు దీవెనలు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్ :

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం బలుసుపాడు గ్రామ నాయకులు బండి అప్పారావు మేనల్లుడి వివాహ అనంతరం జరిగిన నోములు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, అమరావతి మండల అధ్యక్షులు మంచినేని రాజా, అమరావతి మండల మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



క్రైమ్ కౌంటర్ గుంటూరు

# నెలాఖరులోగా వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయండి.-మంత్రి గొట్టిపాటి రవికుమార్.



**క్రైమ్ కౌంటర్ : పిడుగురాళ్ల ప్రతినిధి** (జి.యం.కె)–ఏప్రియల్ నెల చివరి లోగా పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని మేఘా ఇంజనీరింగ్ కాంట్రాక్టును రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.కళాశాల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుండి అధికారుల నుండి పూర్తి సహకారం మీకు ఉంటుందని హామీఇచ్చారు.సోమవారం పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణపనులపై యం పి. శ్రీ కృష్ణదేవరాయలు, మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ పిడుగురాళ్లలో నిర్మితమయ్యే ఈ వైద్య కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రభుత్వ వైద్య కళాశాలగా రూపుదిద్దుకోనుందన్నారు.మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే పల్నాడు జిల్లా ప్రజలతో పాటూ మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల ప్రజలకు సైతం అనుకూలంగా ఉంటుందన్నారు.

విద్యుత్ బిల్లులు తగ్గించామని

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ట్రూ డౌన్ విధానం తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గించామని మంత్రి వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎస్సీ,ఎస్టీల గృహాలకు సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పింఛన్లను ఒక్కసారిగా 4 వేల రూపాయలకు పెంచడం,కుటుంబంలోని పిల్లలందరికీ తల్లికి వందనం,రాజధాని అమరావతికి చట్టబద్ధత,మెడికల్ కాలేజీల నిర్మాణాలు, రహదారుల నిర్మాణం, సాగు నీటి కాల్వల మరమ్మతులు, రైతులు నీటి కొరకు ఇబ్బందులు పడకుండా సాగునీటి సరఫరా చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తున్నామన్నారు.

ఏప్రియల్ ఆఖరు నాటికి వైద్య కళాశాలలో పూర్తి స్థాయి సిబ్బంది పని చేయనున్నారని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు.ఇప్పటికే పరిపాలన యంత్రాంగం,10 మంది వైద్య సిబ్బంది,50 మంది నర్సులు, పారిశుద్ధ్య నిర్వాహకులు వైద్య కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. మే మొదటి వారంలో ఆసుపత్రిలో 12 శాఖలకు సంబంధించిన ఓపీ ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు.

రానున్న రోజుల్లో మరింత మంది సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. ఫేజ్ 2 లో స్పెషలిస్టు సేవలు సైతం అందుబాటులో వస్తాయన్నారు.

వైద్య కళాశాల నిర్మాణంతో పల్నాడు జిల్లా వాసులు వైద్య సేవల కోసం గుంటూరుకో, హైదరాబాద్ కో వెళ్లాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి కానుందని మరో 14 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో అందుబాటులోకి తెస్తామని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.

# సత్తెనపల్లి ఆసుపత్రిలో భద్రతా సిబ్బందికి యూనియన్ కార్డులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...పల్నాడు జిల్లా.....**సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిని ఏఐటియుసి నాయకులు అంజిరెడ్డి, కంబాల శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ పూదోట సందర్శించారు. కూటమి ప్రభుత్వం ప్యానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి రూ. 18,600 జీతాలు ఆదేశించినా, కాంట్రాక్టు ఏజెన్సీలు రూ. 111 మాత్రమే చెల్లిస్తూ దోపిడీ చేస్తున్నాయని వారు ఆరోపించారు. వైద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకొని పేద కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంబాల శ్రీనివాసరావు సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు...

# చట్ట విరుద్ధంగా నిర్మిస్తున్న రిసార్ట్స్ ,లేఔట్స్ పై చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్





**బాపట్ల, ఏప్రిల్ 6 (క్రైమ్ కౌంటర్):** చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రిసార్టులు, అక్రమ లేఅవుట్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్‌ను కలిసి ఆయన ఫిర్యాదు సమర్పించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమంచి, వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సముద్రతీర ప్రాంతంలో సి ఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ రిసార్ట్ నిర్మాణం జరుగుతోందని ఆరోపించారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

అలాగే కఠారివారిపాలెం సముద్రతీరానికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో నాన్ డెవలప్మెంట్ జోన్ వ్యవసాయానికి మాత్రమే వినియోగించాల్సిన భూములను అక్రమంగా లేఅవుట్లుగా మార్చుతున్నారని తెలిపారు. పర్యావరణ, అటవీ సంరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తూ ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అన్నారు.

తీరప్రాంతాల్లో అవసరమైన నిర్మాణాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, స్థానిక అధికారులు చర్యలు తీసుకోకపోగా అనుమతులు మంజూరు చేయడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆమంచి విమర్శించారు.కఠారివారిపాలెం తీరంలో జరుగుతున్న రిసార్ట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, పొట్టిసుబ్బాయిపాలెం తీరంలోని నాన్ డెవలప్మెంట్ జోన్ భూముల్లో జరిగిన అక్రమ లేఅవుట్లపై సమగ్ర దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మాజీ ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, చీరాల మాజీ ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగొరీ, పందిళ్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బజ్జిబాబు, కాంగ్రెస్ నేతలు బొనిగల పేతురుబాబు, బండ్ల బాబు, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో జిల్లాస్థాయి బడ్జెట్ సమావేశం నిర్వహణ



**బాపట్ల, ఏప్రిల్ 6 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లాస్థాయి బడ్జెట్ సమావేశం సోమవారం నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి, నిధుల కేటాయింపులు, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, ఆర్‌డీవో గ్లోరియా, తహసీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి సహా పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లా అవసరాలకు అనుగుణంగా సమగ్ర బడ్జెట్ ప్రణాళికను రూపొందించడంపై సమావేశంలో చర్చలు జరిగాయి.


# దానియేలు కుమారుడి గృహప్రవేశనికి హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడ్లూరి నరసింహారావు అలియాస్ దానియేలు కుమారుడి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి సోమవారం హాజరయ్యారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానీ, అమరావతి మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తాడికొండ కంతేరు రోడ్డు నిర్మించాలి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం** : తాడికొండ నుండి కంతేరు వెళ్లే రోడ్డు ప్రయాణికులకు నరకం చూపిస్తుంది . ఈ రోడ్డులో వాహనాలు రాకపోకలు నిత్యం ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి . తాడికొండ నుండి డైరెక్టా గుంటూరు విజయవాడ బైపాస్ రోడ్డు ఎక్కటానికి అనుకూలమైన రోడ్డు ఈ రోడ్డు . త్వరితగతిన అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నీటి భద్రత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి :



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా తాడికొండ గ్రామంలో అక్కమ్మదేవత చెరువును సందర్శించి,చెరువు పునరుద్ధరణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ కార్యక్రమంలో నీటి సంఘాల నాయకులు, రైతులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ఆసుపత్రిలో భద్రతా సిబ్బందికి యూనియన్ కార్డులు




**క్రైమ్ కౌంటర్ న్యూస్...పల్నాడు జిల్లా.....** సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిని ఏఐటీయుసి నాయకులు అంజిరెడ్డి, కంబాల శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ పూదోట సందర్శించారు. కూటమి ప్రభుత్వం ప్యానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి రూ. 18,600 జీతాలు ఆదేశించినా, కాంట్రాక్టు ఏజెన్సీలు రూ. 111 మాత్రమే చెల్లిస్తూ దోపిడీ చేస్తున్నాయని వారు ఆరోపించారు. వైద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకొని పేద కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కంబాల శ్రీనివాసరావు సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు...

## తిరుమల హుండీలో రూ.400 కోట్ల పాత నోట్లు




**క్రైమ్ కౌంటర్ న్యూస్....** తిరుమల శ్రీవారి హుండీలో రద్దయిన రూ.500, రూ.1000 నోట్ల ప్రవాహం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం టీటీడీ వద్ద సుమారు రూ.400 కోట్ల విలువైన పాత నోట్లు పోగుపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం లేదా ఆర్బీఐ వీటి మార్పిడికి అనుమతి నిరాకరించడంతో ఈ భారీ మొత్తం నిరుపయోగంగా మారింది. మరోవైపు రూ.2000 నోట్లను మాత్రం బ్యాంకులు స్వీకరిస్తున్నాయి. భక్తుల కానుకలను వృధా పోనివ్వకుండా కేంద్రం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు...,.

## నీటి భద్రత -సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య



**చీరాల, ఏప్రిల్ 6 (క్రైమ్ కౌంటర్):** చీరాల నియోజకవర్గంలో "నీటి భద్రత-- సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చెరువు వద్ద జల వనరుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాగునీటి వనరులను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు కీలక చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన నీటి భద్రత కార్యక్రమం రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణ, పూడికతీత పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించే అవకాశం కలుగుతుందని వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఏఎంసీ చైర్మన్, అధికారులు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను దీవించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** సోమవారం అమరావతి మండలం దిడుగు గ్రామ నాయకులు మాగులూరి అశోక్ కుమారుడు, కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





**సత్తెనపల్లి నియోజకవర్గం** ముప్పాళ్ల మండలం పలుదేవర్లపాడు గ్రామం నందు శ్రీ ఆంజనేయ స్వామి వారి 16వ రోజు పండుగ కార్యక్రమం లో పాల్గొని.స్వామి వారిని దర్శించుకుని. ప్రత్యేక పూజలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి కొరత ఉందని తెలిసిన వెంటనే సమస్య పరిష్కరించిన కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులు...

### కల్వకుర్తి మున్సిపాలిటీ సేవలు అభినందనీయం...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–** కల్వకుర్తి పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల బాలుర పాఠశాలలో నీటి కొరత ఉందని తెలుసుకుని వెంటనే విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా వెంటనే కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులు వాటర్ ట్యాంక్ ను గురుకులానికి పంపించారు వెంటనే ఈ సమస్య పరిష్కారం జరిగింది దానిగాను ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు ప్రత్యేకంగా కల్వకుర్తి మున్సిపాలిటీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## వేస్ట్ బ్యానర్స్ క్లాత్ పేపర్స్ తో బ్యాగులు కవర్స్ తయారీ పోటీలు






5-4-26 ఆదివారం సాయంత్రం నరసరావుపేట పట్టణంలో శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ కల్పవల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు, వేస్ట్ పేపర్, వేస్ట్ క్లాత్ మరియు వేస్ట్ బ్యానర్లతో రకరకాల మోడల్స్ గా ఉండే విధంగా బ్యాగులు కవర్స్ తయారీ పోటీలను నిర్వహించడం జరిగినది. పోటీలలో సుమారు 20 మంది పాల్గొన్నారు. చక్కగా తయారుచేసిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ మరియు కన్సోలేషన్ రెండు బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ మహిళల్లో పోటీ తత్వాన్ని, సృజనాత్మక శక్తిని వెలికితీయుటకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెల్లంపల్లి కేశవరావు, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, జల్లి శ్రీనివాసరావు, కొత్త మాసు సుజాత లక్ష్మి, ఊర లక్ష్మీ సుజాత, పూనూరి కృష్ణకుమారి, నేరెళ్ల విజయలక్ష్మి, కే ఎమ్ ఎల్ ప్రసాద్, గార్లపాటి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. విజేతలకు ప్రత్యేక బహుమతులు పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయడం జరిగినది.

## బిజెపి జెండాను ఆవిష్కరించిన రామారావు సాంబశివరావు






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం జలాల పురం గ్రామంలో బిజెపి నాయకులు సరిపూడి సాంబశివరావు సరిపూడి రామారావు , ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా సరిపూడి రామారావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, ఐదు కోట్ల ఆంధ్రుల కలలో నెరవేర్చిన ఘనత బిజెపికే దక్కుతుందని, పెదకూరపాడు మండలంలో బిజెపిని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైం కౌంటర్ ప్రకాశం

మంగళవారం 07 ఏప్రిల్ 2026



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...మార్కాపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న .జిల్లా కలెక్టర్ విజయ సునీత. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న .జిల్లా కలెక్టర్ విజయ సునీత
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఆర్డిఓ ప్రభాకర్, కనిగిరి ఆర్డీవో శివరామిరెడ్డి...

## తర్లపాడు మండలం సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా ఈరోజు మార్కాపురం పట్టణంలోని విహారి గ్రాండ్ ఇన్



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... లో తర్లుపాడు మండల సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్లను సత్కరించుకోవడం జరిగింది. గత ఐదేళ్లుగా ఎన్నో వ్యయ ప్రయాసలు పడి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సేవకు సర్పంచ్‌లు మరియు వారి కుటుంబ సభ్యులు చేసిన కృషి, త్యాగాలు నిజంగా ప్రశంసనీయం. రాష్ట్రంలో పాలన మారినా, ఒత్తిళ్లు వచ్చినా పార్టీని వీడకుండా పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,పై నాపై నమ్మకంతో పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాగా వేయడానికి ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చాను...

## యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు అరెస్ట్




పామూరు, ఏప్రిల్ 6, క్రైం కౌంటర్  పామూరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బోడా మాధవి ఆత్మహత్య కేసులో నిందితుడు షేక్ నాగూర్ భాషాను ఆదివారం పామూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సోమవారం పామూరు సిఐ, ఎస్ఐ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పామూరు లోని ప్రైవేట్ స్కూల్ నందు టీచర్ గా పని చేస్తూ ఉండగా, పామూరు మండలం లోని మోపాడు కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగూర్ భాషా తన పిల్లల కోసం స్కూల్ కి వెళ్ళి వస్తు మాధవి యొక్క ఫోన్ నెంబర్ తీసుకొని స్నేహం ఏర్పరుచుకొని యువతితో ఫోన్ చాటింగ్, వీడియో కాల్ చేస్తూ మంచిగా ఉన్న సమయము లో వీడియో కాల్స్ మాట్లాడుతూ యువతికి తెలియకుండా నగ్న వీడియోస్ స్క్రీన్ రికార్డు చేసుకొని ఆమెతో తన కోరిక తీర్చమని (శారీరకముగా కలవాలని ఒత్తిడి) లేకుంటే వీడియోస్ సోషల్ మీడియాలో ఉంచుతానని బెదిరిస్తూ ఉండగా అందుకు మాధవి నేను చనిపోతాను గాని అలాంటి పని చేయను అని చెప్పగా అందుకు నాగూర్ బాషా నీవు చని పోయిన పర్వాలేదు నా కోరిక తీర్చమనీ ఇబ్బంది పెడుతుండగా వీడియోస్ సోషల్ మెడియాలో పెడితే తన పరువు,కుటుంబ పరువు పోతుందని యువతి శనివారం సాయంత్రం ఇంటిలో ఎవరు లేని సమయం లో ఉరివేసుకొని చనిపోవడము జరిగినది. ఈ కేసు దర్యాప్తు లో బాగముగా ముద్దాయి యొక్క సమాచారం మేరకు ఆదివారం అరెస్ట్ చేశారు. సోమవారం రిమాండ్ నిమిత్తం కనిగిరి ఏజెఎఫ్ సీఎం కోర్ట్ నందు హాజరుపరచడమైనదని తెలిపారు.

## కే సురేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిద్దలూరు యు పి ఎస్



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా..... ఈరోజు అనగా 6.4.2026 మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకొని వారి వద్ద నుంచి 80800 నగదును స్వాధీన పరుచుకుని చేసుకుని వాళ్ళని అరెస్టు చేయడమైనది
కే సురేష్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
గిద్దలూరు యుపిఎస్



క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా.....దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ,కి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసిన్ూ= కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్ మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాచగోర్ల పిచ్చయ్య యాదవ్ దోర్నాలగ్రుజ డుమవాత్ లతా చంద్రకాంత్ నాయక్....

## మూతబడిన డిపిఓ కార్యాలయం




ఒంగోలు  క్రైం కౌంటర్ ప్రతినిధి, కలెక్టర్ కార్యాలయ ఆవరణశీలో ఉన్న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయము సోమవారం తలుపులు తాళం వేసి ఉంది. డిపిఓ కొసం వివిధ పనుల పలు ప్రాంతాల నుంచి అధికారులు, సిబ్బంది, తదితరులు వచ్చారు. దీంతో అధికారులు, సిబ్బంది వెను తిరిగి వెళ్ళామని పలువురు పేర్కొన్నారు. సమస్యను గురించి డి పి ఓ తో ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

## వైద్య సేవలను లను అందించాలి! ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,పట్టణంలో హెచ్ డీ ఎఫ్ సి బ్యాంకు సమీపంలో తులసి దంత వైద్యశాల, కోవూరు రోడ్డులో ప్రణవి చిన్నపిల్లల కంటి హాస్పిటల్ ఇటీవల ప్రారంభోత్సవం జరుపుకున్నాయి.నిర్వాహకుల ఆహ్వానంతో ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు హాస్పిటల్స్ కు వెళ్లి డాక్టర్లకు శు భాకాంక్షలను తెలియజేశారు. ముఖ్యంగా పేదలకు మంచి వైద్య సేవలను అందించాలని సూచించారు. ఆయనవెంట టిడిపి నాయకులు బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్ ను కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం విజయవాడలోని ఉండవల్లిలో భేటీ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ఇతర కార్యక్రమాలను గురించి లోకేష్ కు ఆయన వివరించారు. అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తుండడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా పెండింగ్ లో ఉన్న పనులను గురించి ఆయన ప్రస్తావించారు.వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా కోదండ రాముని చక్రస్నానం



కందుకూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి, పట్టణంలోని పెద్ద బజార్ శ్రీ కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారం ఎంతో వైభవంగా చక్రస్థానం నిర్వహించారు. టీటీడీ వేద పండితులు శ్రీమాన్ గుడివర్తి వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఎంతో వైభవంగా భక్తుల మధ్య చక్రస్థానం ఎంతో వైభవంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీ కోదండ రామస్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొనిజేటి రవికుమార్, అనిల్ కుమార్ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీను, వైఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పుల మధు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం శంకుస్థాపన కార్యక్రమంలో.. కోటపాటి జనార్దన్ రావు (రాష్ట్ర టిడిపి కార్యదర్శి)



పామూరు, ఏప్రిల్ 6, క్రైం కౌంటర్  మండలంలోని బోట్లగూడూరు పంచాయతీ రఘునాథపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అచ్చమాంభ పేరెంటాలు అమ్మవారి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో సోమవారం కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

# ఈనెల 12 జరిగే ఏఐటీయుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, నగరంలోని మల్లయ్య లింగం భవనం లో ఆదివారం జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కే మురళి వై ఆనందమోహన్ లు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా మహాసభ కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 106 సంవత్సరాల నుండి ఏఐటీయూసీ జెండా నీడన కార్మికులు ఉద్యమించి 8 గంటల పని దినాలు, కనీస వేతన చట్టము, ఫ్యాక్టరీ చట్టము, కాంట్రాక్టు లేబర్ చట్టం, ఉద్యోగ భద్రతా, పిఎఫ్ చట్టం, గ్రాడ్యుటీ చట్టం వంటి అనేక చట్టాలను సాధించి తీసుకురావడం జరిగిందని వారు అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ కార్మికులు ఉద్యమించే సాధించుకున్న 44 చట్టాలు ను నాలుగు కోడ్ లు గా మార్చి కార్మికులను యాజమాన్యాలను బానిసలుగా మారుస్తుందని వారు అన్నారు. కార్మికుల పోరాడి సాధించిన చట్టాలను కాపాడుకోవాలంటే కార్మికులు త్యాగపూరితమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జరిగే మహాసభలు లో భాగంగా 12వ తేదీ ఆదివారం జరిగే ఏ ఐ టి యు సి జిల్లా మహాసభలకు జిల్లా నలుమూలల నుండి ఏఐటియుసి అనుబంధాల సంఘాల ప్రతినిధులతో పాటు వేలాదిమందిగా కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. మహాసభలలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఆర్ రవీంద్రనాథ్ పాల్గొని కార్మిక హక్కులను, వాటికి సంబంధించిన చట్టాలను వివరించి అనేక విషయాల గురించి వివరించటం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ అనుబంద ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నీలిశెట్టి నరసయ్య, ఏఐటియుసి అనుబంద స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జమ్మలమడుగు రవి, కంకణాల చిన బ్రహ్మయ్య, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, సిపిఐ నాయకులు ఉప్పుటూరి మాధవరావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వజ్జా చంద్రమోహన్, రైతు సంఘం నాయకులు సుభాను తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి మండలం ఓబులక్కపల్లి గ్రామం పొలాల్లో పిడుగుపాటు..



క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.. పొలాల్లో పని ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో పిడుగు పడడంతో తిరుమలశెట్టి సుబ్బలక్ష్మమ్మ (40)అనే మహిళ పిడుగుపాటుకి గురై గాయపడగా మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించినట్లు సమాచారం..

# వృద్ధుడు పై వ్యక్తులు దాడి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఓ వృద్ధుడుపై ముగ్గురు వ్యక్తులు కలిసి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. మండలం లోని ఓగూరు గ్రామానికి చెందిన కలవకూరి మాల కొండయ్య (75) పై పిడికిటి రాజేషు, పిడికిటి వెంకటేశ్వర్లు, సు దోసన రాడ్లులతో కలిసి దాడి చేశారు. మాలకొండయ్య కుడి కాలు తోడుకు ఆరు కుట్లు, చేతికి ఐదు కుట్లు, కుడి కన్నుకు గాయమైంది. స్థానిక ఏరియా వైద్యశాలలో పొందుతున్నారు. తృటిలో ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. వృద్ధుని వైద్యశాలలో చేర్పించిన వ్యక్తులను ఓ వ్యక్తి ఫోన్ లో బెదిరించారని స్థానికులు పేర్కొన్నారు.బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్ఐ ఏ .బాలకృష్ణ కేసును విఛారింస్తామని సోమవారం చెప్పారు.

# వైసీపీ పెద్ద డ్రామా కంపెనీలా తయారయ్యింది: ఎమ్మెల్సీ అనురాధ

అమరావతి: వైసీపీ రాజకీయ పార్టీలా కాకుండా ప్రజలను మభ్యపెట్టే డ్రామా కంపెనీలా తయారైందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శాసనసభలో ఒకవైపు అమరావతే రాజధాని అని ఒప్పుకుంటూనే.. బయట మాత్రం రాజధానిపై విషం చిమ్మడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అమరావతి అభివృద్ధిని దోపిడీ అంటున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసలైన దోపిడీ అంటే ఏంటో తెలుసుకోవాలని మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారని.. అక్రమ ఆస్తుల కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి బెయిల్ మీద తిరగడాన్నీ దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ చెప్పుకొచ్చారు.దోపిడీ అంటే.. పోలవరం ప్రాజెక్టు పని మొదలు పెట్టకుండానే మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో నిధులు వెనకేసుకోవడమే దోపిడీ అని.. మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్స్ లేకుండా నగదు వసూళ్లు చేయడాన్ని కూడా దోపిడీ అంటారని జగన్‌కు చురకలు అంటించారు. మైనింగ్ లీజుల పేరుతో దోచుకోవడం అసలైన స్కామ్ అంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 22ఏ పేరుతో విశాఖలో వేల ఎకరాల చుక్క భూములను కబ్జా చేయడాన్ని దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ ఆరోపించారు. అమరావతి అంటే కేవలం భూములు కాదు.. అది ఐటీ హబ్, స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీలు, వేల మంది యువతకు ఉపాధి కల్పించే గ్లోబల్ సెంటర్ అని కొనియాడారు. ఏపీ రాజధాని లేని పరిస్థితిని చూసి దేశమంతా జాలిపడుతోందని, ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం పార్లమెంట్‌లో ఈ విషయంపై మాట్లాడటం వైసీపీ నైతిక ఓటమికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. ప్రెస్ మీట్లతో బురద..రాజధానిని ఎలా దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారితో ప్రెస్ మీట్లు పెట్టించి బురద చల్లుతున్నారని ఆగ్రహించారు ఎమ్మెల్సీ. రాజధానిపై ఒక స్పష్టమైన విజన్ లేకపోగా అమరావతిపై ఇన్ని అబద్ధాలు ఆడటం కేవలం కక్ష సాధింపు చర్యే అంటూ నిప్పులు చెరిగారు. గతంలో చెప్పిన మాటలకు ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదని.. జగన్ ఆడిన అబద్ధాలన్నింటినీ మంత్రి లోకేశ్ వీడియోల సాక్ష్యంతో సహా బయటపెట్టారని తెలిపారు. మంత్రి లోకేశ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కేవలం బురద చల్లడమే లక్ష్యంగా వైసీపీ నాయకత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాజధాని కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగాన్ని అవమానించడం తగదని వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్‌కు ఎమ్మెల్సీ అనురాధ హితవుపలికారు.

జగన్‌ది కాలక్షేపం.. బాధ్యత లేకుండా ప్రవర్తించినందుకే ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారని అనురాధ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్ట్ అంటే ఏంటో తెలుసుకోకుండా రాజధానిపై అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. రాజధాని లాంటి సీరియస్ అంశాలపై చర్చ వస్తే.. సమాధానం చెప్పలేక 'మావిగన్' అని అర్థం లేని పదాలతో కాలక్షేపం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

## ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కారం అందించడం ప్రధాన లక్ష్యం: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ .వి .హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంకు 80 ఫిర్యాదులు









క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా..... ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మరియు పోలీస్ అధికారులు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యలను ధైర్యంగా జిల్లా ఎస్పీ , మరియు పోలీస్ అధికారులకు విన్నవించారు. పోలీసులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల పూర్వాపరాలను తెలుసుకుని, వాటిని చట్టపరంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. మీకోసం ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నవారి సమస్యలను విని, వారికి సత్వర న్యాయం కల్పించాలని, సంఘటన ప్రదేశాన్ని సందర్శించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ , ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్/భూ/ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేదింపులు, ఉద్యోగ మోసాలు మరియు పలు ఫిర్యాదులు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి. రమణకుమార్, చీమకుర్తి సీఐ డి.ప్రసాద్, అద్దంకి టౌన్ సీఐ సుబ్బరాజు, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు....,.

# వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి - గంగసాని దంపతులు





పామూరు, ఏప్రిల్ 6, క్రైం కౌంటర్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు మరియు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిని పుట్టినరోజు వేడుకలో కనిగిరి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తో కలిసి పాల్గొని పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసిన పామూరు మండలం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పామూరు మండలం ఎంపీపీ (రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్) గంగసాని లక్ష్మి పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాకర్తలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పిఠాపురం ప్రజలకు గుడ్ న్యూస్.. పవన్ చొరవతో రూ.37.25 కోట్లు విడుదల

ఏప్రిల్ 06 క్రైమ్ కౌంటర్ న్యూస్): పిఠాపురం: కాకినాడ జిల్లా ప్రజలకు గుడ్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి ఫలించింది. పిఠాపురం రైల్వేస్టేషన్‌కి మహర్దశ పట్టింది. డిప్యూటీ సీఎం ప్రయత్నాల మేరకు 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' పరిధిలోకి పిఠాపురం రైల్వేస్టేషన్ చేరింది. ఈ రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు కేంద్రం రూ.37.25 కోట్లు కేటాయించింది. త్వరలోనే అభివృద్ధి పనులు చకచకా ప్రారంభం కానున్నాయి. దీంతో పిఠాపురం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.దీనిపై పిఠాపురం నియోజకవర్గ ప్రజలు, జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుంచో స్టేషన్ మరమ్మతు పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. తమ అభిమాన నటుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో నేడు సమస్యలు తొలగిపోతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లను అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.



క్రైం కౌంటర్ విజయవాడ

# కూటమి ప్రభుత్వంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూన్నా యువ నేత..

## నేను సైతం అంటూ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా యువత ఎంట్రీ..





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 06(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నంలో భారతీయ జనతా పార్టీలో అడుగుపెట్టిన మినుకూరి రామకృష్ణ, పార్టీలోకి చేరిన కొద్ది వ్యవధిలోనే పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఇబ్రహీంపట్నంలో భారతీయ జనతా పార్టీ దిమ్మె కట్టి బలమైన పునాది వేశారు.

ఈ జెండా దిమ్మె ఆవిష్కరించేందుకు జిల్లా నుంచి ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మన ఊరు, మన జెండా,లో భాగంగా, ఎన్టీఆర్ జిల్లాసోషల్ మీడియా కో కన్వీనర్ మినుకూరి రామకృష్ణ, కృష్ణకుమారి వీరిద్దరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబీసీ మోర్చా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ పదవులు అలంకరణకు పరిమితమైతే కాదు మన పరిసర ప్రాంతాల్లో మన భారతీయ జనతా పార్టీ అధినాయకులు ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నారో ఆ పథకాలు అన్నిటిని కూడా ఈ పథకాన్ని మా పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాల కోసం అమలు చేస్తున్నారు ఈ పథకం ద్వారా ఈ విధంగా లబ్ధి పొందవచ్చును అని ఆయన సూచించారు ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త నడుము కట్టి వెన్నుతట్టి మన పార్టీని బలపరచుకోవడమే లక్ష్యంగా బూతు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని జిల్లా పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలోరేగళ్ల రఘునాథరెడ్డి, నూతులపాటి బాల కోటేశ్వరరావు, మారాసు కృష్ణమోహన్, కరుకుమల్లి సత్యవతి, మండల పార్టీ నాయకులు కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం యువ నాయకులను జిల్లా పార్టీ నాయకులు అభినందించారు.

# బాబు జగజ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 118 వ జన్మదిన వేడుకలు







**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** బాబు జగజ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 118 వ జన్మదిన వేడుకలు మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ యువసేన అధ్యక్షతన నిర్వహించే జయంతోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయిన చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరిని ఆహ్వానించగా వారి కోరికపై బాబు జగజీవన్ రామ్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు బాబు జగజ్జీవన్ రామ్ గురించి ఆయన చేసిన సేవల గురించి తెలియచేస్తూ భారతదేశ ఉపప్రధానిగా విశేషమైన సేవలను అందించి దేశ ప్రజలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకొన్నారని,బాబూజగజ్జీవన్ రామ్ ఉప ప్రధాని గా ప్రజాసేవ చేసారని,బాబు జగజ్జీవన్ రామ్ జన్మించి నేటికీ 118 సంవత్సరాలు ఐనా నాటినుండి ఈ రోజు వరకు ప్రజల మనస్సులో కొలువైనారని,నేటి యువతకు కూడా మార్గదర్శకులు గానూ,చరిత్ర పుటల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా జివించాలని,నీతి, న్యాయం,గా జీవిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గ్రామానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని యువత అందరూ కూడా సత్ప్రవర్తనతో మెలగాలని కోరుకుంటున్నానన్నారు అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జగజీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో చల్లగుల్ల శోభనాద్రి చౌదరి పాల్గొని అందర్నీ ఆప్యాయతతో పేరు పేరునా పలకరిస్తూ వడ్డన చేశారు, ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలి

సినీ రాజధానిగా విజయవాడను తీర్చిదిద్దాలి

ఏపీ ఫిల్మ్ చాంబర్ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే గద్దె




**ఏప్రిల్ 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ కల్చరల్, ఆంధ్రప్రదేశ్‌లో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని, విజయవాడను సినీ రాజధానిగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి (ఏపీ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్ర పరిశ్రమ ఇక్కడకు వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్మాత, ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఏఎం రత్నం మాట్లాడుతూ ఫిల్మ్ చాంబర్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు అంబటి మధుమోహన్‌కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 100 ఎకరాలు కేటాయించి, ఫిల్మ్ సిటీ నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. ఆ ఫిల్మ్ సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టాలని సూచించారు. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సినీ ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా మధుమోహన్‌కృష్ణ బాధ్యతలు స్వీకరించగా, ఉపాధ్యక్షులుగా సీవీఎస్ వర్మ, లక్ష్మీనరసింహం, ఏ.లోహిత్‌కుమార్, కార్యదర్శిగా మోహన్ గౌడ్, సంయుక్త కార్య దర్శులుగా వరప్రసాద్, ఎన్‌ఎస్ మూర్తి, ప్రసాద్‌రెడ్డి, కోశాధికారిగా కె.రవీంద్రనాథ్ బాధ్యతలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎంఎస్ చౌదరి, ఎం.శ్రీనాథరావు, పీవీ రమణమూర్తి, పి.రమణారెడ్డి, అనగాని శ్రీనివాసరావు, యు.వెంకట్రావు, బాందేపురపు మూర్తి, డి.ప్రభాకర్‌రావు, రాజేశ్వరరావు, రామచంద్రరావు ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

## ఉద్యోగులకు సీఎం చంద్రబాబు బంపర్ ఆఫర్..

# ఫర్ఫామెన్స్ బాగుంటే అదిరిపోయే గిఫ్ట్



**ఏప్రిల్ 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను యాడికి జలధార సభలో చదివి వినిపించిచారు సీఎం చంద్రబాబు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేసిన ఆయన సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదిక మీదకు పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని సూచించారు. అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తామని అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు.ప్రజా సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని, ప్రజలకు సేవలందించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో అడిగారు సీఎం చంద్రబాబు. ఎవ్వరూ అడ్డుకోవడం లేదని ప్రజలు సమాధానం ఇచ్చారు. ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు సీఎం. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతో చప్పట్లు కొట్టించారు. చక్కగా పని చేసిన వారిని ప్రోత్సహిస్తాం.. ఇంకా పని చేయని వారిని గాడిలో పెట్టేలా చేస్తామన్నారు. అధికారులపై కావాలని ఫిర్యాదులు చేయకుండా.. పనితీరు ఆధారంగా బేరీజు వేయాలని ప్రజలకు సీఎం సూచించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని సీఎం అన్నారు. పనితీరు ఆధారంగానే ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను విశ్లేషించేలా ఆలోచన చేయాలన్నారు సీఎం చంద్రబాబు. మరోవైపు గత ప్రభుత్వంలో వ్యవస్థలు ఏ విధంగా విధ్వంసం జరిగిందో వివరించారు సీఎం చంద్రబాబు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారని.. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందన్నారు. గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అన్నారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికాయన్నారు.

అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్ తో అవినీతి జరిగిందని అంటున్నారని మండిపడ్డారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నామని.. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామన్నారు. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం– నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయన్నారు.

## బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం..

# సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి, ఏప్రిల్ 6:** బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం చంద్రబాబు పోస్టు చేశారు సీఎం చంద్రబాబు ట్వీట్ 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.



# విద్యార్థులతో పనులు.. ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్

**ఏప్రిల్ 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా: అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో దారుణ ఘటన వెలుగు చూసింది. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులతో పని చేయించడంపై ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ మేరకు విచారణకు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సహా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చింది. అసలేం జరిగిందంటే.. అంబాజీపేట జడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు రెండ్రోజుల కిందట విద్యార్థులతో పనులు చేయించారు. పనులు చేస్తుండగా 8వ తరగతి విద్యార్థి మణికంఠ చేతికి తీవ్రగాయమైంది. దీంతో బాలుడిని హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం కాస్తా ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ నాగమానస దృష్టికి వెళ్లింది.

క్రైం కౌంటర్
సినిమా

మంగళవారం 07 ఏప్రిల్ 2026



## జీవితంలోనే పెద్ద పశ్చాత్తాపం అంటూ కామెంట్స్..

విఘ్నేష్ శివన్.. దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళంలో విజయవంతమైన దర్శకుడు. శింబు నటించిన 'బోడ బోడి' సినిమాతో తమిళ చిత్రసీమలో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ తర్వాత విజయ్ సేతుపతి, నయనతార జంటగా నటించిన నానుమ్ రౌడీ తాన్ అనే సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రానికి హీరో ధనుష్ నిర్మాత. తెలుగు, తమిళంలో మంచి విజయం సాధించింది. ఆ తర్వాత సూర్య నటించిన 'తానా సెర్ంద కూట్టం' చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన తెరకెక్కించిన లేటేస్ట్ మూవీ ఎల్ఐకే. ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటించారు. ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించి, ఆ తర్వాత వాయిదా వేశారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలోనే ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న విఘ్నేష్.. హీరో ధనుష్ తో తనకున్న అనుబంధంపై స్పందించారు. ధనుష్ తో తన స్నేహం బ్రేక్ కావడం తన జీవితంలోనే పెద్ద పశ్చాత్తాపం అని అన్నారు.విఘ్నేష్ శివన్ మాట్లాడుతూ.. "నాకు హీరో ధనుష్ అంటే చాలా ఇష్టం. నటుడిగానే కాకుండా, నేను అతడిని ఎంతో గౌరవిస్తాను. ధనుష్ పుట్టినరోజు జూలై 28న. అదే రోజున మా నాన్న గారు చనిపోయారు. అందుకే నేను ధనుష్ లో మా నాన్నను చూసుకుంటాను. నాకు అతనంటే అంత ఇష్టం. కానీ కొన్నిసార్లు కొంతమందితో మనకెందుకు విభేదాలు వస్తాయో మనకే తెలియదు. దాన్ని మనం అర్థం చేసుకోలేం. పరిస్థితులు అలా ఉంటాయి. ధనుష్‌తో నా స్నేహం కోల్పోవడాన్ని నా జీవితంలోనే అతిపెద్ద నష్టంగా భావిస్తాను. మనం ఎంతో ఇష్టపడేవారితో మన స్నేహం కోల్పోతే అతి జీవితంలోనే పెద్ద లోటు. నేను ఎక్కడో ఏదో తప్పు చేసి ఉంటాను. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే, అది ధనుష్ వల్లే. నా ప్రస్తుత పరిస్థితికి అతనే ప్రధాన కారణం. వెళ్లైయిల్ల పట్టధారి షూటింగ్ సమయంలో నేను రెండేళ్లకు పైగా అతనితో ఉన్నాను. ఆ సమయంలో అతడు తిన్న తర్వాతే తినేవాడిని. అంతగా మా మధ్య అనుబంధం ఉండేది. కానీ ఇప్పుడు ఏం జరిగిందో తెలియదు. ఇద్దరు వ్యక్తుల మధ్య ఏదైనా సమస్య వస్తే కూర్చుని మాట్లాడుకుంటే సరిపోయేది. కానీ అలాంటిదేం జరగలేదు. ధనుష్ తో స్నేహం కోల్పోవడం నా జీవితంలో పెద్ద పశ్చాత్తాపం" అంటూ చెప్పుకొచ్చారువిఘ్నేష్ శివన్, నయనతార ఇద్దరూ నానుమ్ రౌడీ తాన్ సినిమా షూటింగ్ సమయంలోనే ప్రేమలో పడ్డారు. ఈ చిత్రానికి ధనుష్ నిర్మాత. అయితే తమ పెళ్లి డాక్యుమెంటరీలో ఈ సినిమా నుంచి మూడు సెకన్ల వీడియో ఉపయోగించుకున్నారు. దీంతో తమ అనుమతి లేకుండా వీడియో ఎలా వినియోగిస్తారంటూ ధనుష్ టీమ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే నయనతార తన సోషల్ మీడియా ఖాతాలో ధనుష్ ను విమర్శిస్తూ సుధీర్ఘ పోస్ట్ చేసింది. కేవలం మూడు సెకన్ల వీడియోకు రూ.10 కోట్లు డిమాండ్ చేయడమేంటనీ మండిపడింది. అదే సమయంలో అటు విఘ్నేష్ శివన్ సైతం ధనుష్ కు వ్యతిరేకంగా పోస్టులు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఫ్రెండ్షిప్ బ్రేక్ అయ్యింది.



# వంటింటి దినుసులతో ఔషధం

హైదరాబాద్ సిటీ: వంటిల్లు అద్భుత ఔషధాలయం అని పెద్దలు ఊరికే అనలేదు. పోపులపెట్టెలోని దినుసులు, పదార్థాలే అతిపెద్ద జబ్బులను కూడా కట్టడి చేస్తాయనడానికి నిదర్శనం జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) పరిశోధన. మానవాళిని పీడిస్తోన్న అతిపెద్ద సమస్య మధుమేహం. ధనిక, పేద... చిన్న, పెద్ద... పల్లె, పట్టణమన్న తేడాల్లేకుండా... అందరినీ ఇక్కట్లపాలు చేస్తోంది. మధుమేహ నియంత్రణకు మార్కెట్లో ఎన్నోరకాల ఔషధాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే దీర్ఘకాలంగా డయాబెటీస్?తో బాధపడుతున్న వారిలో మూత్రపిండాల వ్యాధులు(నెఫ్రోపతి), నరాలు దెబ్బతినడం(న్యూరోపతి),
కంటి చూపు మందగించడం లేదా కొన్నిసార్లు పూర్తిగా కోల్పోవడం (రెటినోపతి), కంటి శుక్లాలు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తడం చూస్తుంటాం. మధుమేహ బాధితుల పాలిట ముప్పుగా పరిణమించే ఈ ఆరోగ్య సమస్యలను నియంత్రించే చక్కటి ఔషధాన్ని అందించేందుకు తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. అదీ పోపులపెట్టెలోని దినుసుల ఆధారంగా. అల్లం, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ఉసిరి, పసుపు... ఈ ఐదు రకాల పదార్థాల మిశ్రమంతో ఓ పాలి హెర్బల్ ఎక్స్‌ట్రాక్టును అభివృద్ధి చేస్తున్నట్లు శాస్త్రవేత్త డా. జి. భానుప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఇది మధుమేహాన్ని నియంత్రిస్తుందని చెబుతున్నారు.

రెండేళ్లలో అందుబాటులోకి..

డయాబెటీస్ రోగుల ప్రాణప్రదాయినిగా నిలిచే ఈ ఔషధం అభివృద్ధిపై ఎన్ఐఎన్‌లో 15ఏళ్లుగా పరిశోధన జరుగుతున్నట్లు శాస్త్రవేత్త భానుప్రకాష్ రెడ్డి చెప్పారు. సాధారణంగా రక్తంలో అధికంగా పోగుపడిన గ్లూకోజ్‌ను అల్డోస్ రిడక్టేజ్ అనే ఎంజైమ్ సార్బిటాల్‌గా మారుస్తుంది. కణాలలో పేరుకుపోయిన సార్బిటాల్ ఆక్సిడేటివ్ ఒత్తిడిని కలిగించడం వల్ల నరాలు దెబ్బతినడం, మూత్రపిండాల వ్యాధులు, చూపు మందగించడం, శుక్లాలు రావడం వంటి సమస్యలకు దారితీస్తుంది. అయితే భారతీయ వంటింటి దినుసులైన అల్లం,



దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ఉసిరి, పసుపు... పదార్థాల మిశ్రమం నుంచి తీసిన హెర్బల్ ఎక్స్‌ట్రాక్టుకు అల్డోస్ రిడక్టేజ్ ఎంజైమ్‌ను నిరోధించే సామర్థ్యం ఉన్నట్లు ఎన్ఐఎన్ పరిశోధనలో తేలింది. అంతేకాదు, ఊబకాయంతో బాధపడేవారిలో కొన్నిరకాల ప్రొటీన్లు మారుతుండడంతో తలెత్తే సమస్యలను సైతం ఈ హెర్బల్ ఔషధం నియంత్రిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికే అధికబరువున్న ఎలుకలపై హెర్బల్ ఔషధాన్ని ప్రయోగించగా సత్ఫలితాలు వచ్చాయని తెలిపారు.
ముఖ్యంగా రెటినోపతి, నెఫ్రోపతి సమస్యలు తగ్గుముఖం పట్టినట్లు గుర్తించామని శాస్త్రవేత్త భానుప్రకాశ్ రెడ్డి తెలిపారు. మనుషులపై క్లినికల్ ట్రయల్స్ జరగాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికే ఈ పరిశోధనపై 30కుపైగా పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమైనట్లు సమాచారం. అంతా సజావుగా సాగితే మరొక రెండు సంవత్సరాల్లో ఈ హెర్బల్ ఔషధం మార్కెట్లోకి వస్తుంది అని పరిశోధకులు చెబుతున్నారు.

# గడువు ముగిసిన గుడ్లను ఇలా గుర్తించండి



ఇంటర్నెట్ డెస్క్: గుడ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి, కానీ గడువు ముగిసిన లేదా పాడైపోయిన గుడ్లను తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి గుడ్లు వాడే ముందు వాటి నాణ్యతను పరీక్షించడం చాలా అవసరం.పాడైపోయిన గుడ్లలో సాల్మొనెల్లా వంటి హానికరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇవి శరీరంలోకి వెళ్లినప్పుడు కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కలుగుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది మరింత ప్రమాదకరం.

వికారం, వాంతులు:

పాడైన గుడ్లు తింటే శరీరంలో విషపదార్థాలు పెరిగి వెంటనే వికారం, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

జ్వరం, నీరసం:

బాక్టీరియా ఇన్ఫెక్షన్ పెరిగితే శరీరం దానితో పోరాడేందుకు ఉష్ణోగ్రత పెంచుతుంది. దీంతో జ్వరం వస్తుంది. అలాగే అలసట, నీరసంగా అనిపిస్తుంది.

రోగనిరోధక శక్తి తగ్గడం:

గడువు ముగిసిన గుడ్లు తింటే రోగనిరోధక శక్తి బలహీనమవుతుంది. దాంతో చిన్న చిన్న వ్యాధులు కూడా త్వరగా అంటుకుంటాయి.

పాడైన గుడ్డును ఎలా గుర్తించాలి?

గుడ్డును నీళ్లలో వేసి చూడండి. తాజా గుడ్డు పూర్తిగా మునిగిపోతుంది. పాడైపోయిన గుడ్డు నీళ్లపై తేలుతుంది. అటువంటి గుడ్డును ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదు. గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ వాటి నాణ్యతపై జాగ్రత్త అవసరం. గడువు ముగిసిన గుడ్లు తినకుండా, ముందుగా చెక్ చేసుకోవడం ద్వారా ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

# టీమిండియా ఛీ కొట్టినా.. బ్యాడ్ లక్కోడి ఆటతీరుకు కోహ్లీ ఫిదా..



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భావోద్వేగాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. చెన్నై జట్టు వరుస వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో సర్ఫరాజ్ ఖాన్ ఒంటరి పోరాటం చేసిన సంగతి తెలిసిందే. అతను అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, విరాట్ కోహ్లీ ఈల వేసి మరీ అతన్ని పిలిచి, చప్పట్లతో అభినందించడం గమనార్హం. ఒకప్పుడు బెంగళూరు జట్టులోనే కలిసి ఆడిన వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం ఈ సందర్భంగా స్పష్టంగా కనిపించింది. క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన ఈ దృశ్యం క్రికెట్ అభిమానుల మనసు గెలుచుకుంది.

సర్ఫరాజ్ ఖాన్ వీరోచిత పోరాటం..

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టుకు ఆరంభంలోనే గట్టి షాకులు తగిలాయి. పవర్‌ప్లేలోనే రుతురాజ్ గైక్వాడ్, ఆయుష్ మ్హాత్రే వంటి కీలక వికెట్లను కోల్పోయి 30 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. సంజూ శాంసన్ కూడా త్వరగానే అవుట్ కావడంతో చెన్నై ఓటమి ఖాయమనిపించింది. అయితే, ముంబైకి చెందిన సర్ఫరాజ్ ఖాన్ మాత్రం బెదరలేదు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తం 8 ఫోర్లతో బెంగళూరు బౌలర్లపై ఎదురుదాడి చేసి మ్యాచ్‌ను రక్తికట్టించాడు.

ఒంటరి పోరాట యోధుడిగా సర్ఫరాజ్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన ఆశాజనకంగా లేకపోయినప్పటికీ, సర్ఫరాజ్ ఖాన్ మాత్రం నిలకడగా రాణిస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ అద్భుతమైన బ్యాటింగ్‌తో తన సత్తా చాటాడు. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో అవుట్ అయ్యే వరకు అతను చెన్నై ఆశలను సజీవంగా ఉంచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఒత్తిడికి లోనుకాకుండా సర్ఫరాజ్ ఆడిన తీరు విమర్శకుల ప్రశంసలు కూడా పొందుతోంది. కోహ్లీ వంటి దిగ్గజ ఆటగాడి నుంచి లభించిన ఈ గుర్తింపు సర్ఫరాజ్ భవిష్యత్తుకు మరింత ఊతాన్ని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jaganannna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In